

మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

మృతుడి కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 16 : జిల్లా కేంద్రంలోని మూడో వార్డుకు చెందిన బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు ఫజల్ సోదరుడు అప్సర్ ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మృతుని ఇంటికి వెళ్లి అప్సర్ మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు నందిమల్ల అశోక్, సదుర్ల, రమేశ్, జోహెబ్, హుస్సేన్, ఇమ్రాన్, అరీఫ్, ఏకే పాషా, చిట్యాల రాము, అస్లాం, ఖలీల్, తోట శ్రీను, నసీంఖాన్ తదితరులున్నారు.

నిమజ్జనానికి తరలిన గణనాథులు

వనపర్తి : వినాయకుడి ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్న ప్రముఖ రాజకీయ నాయకులు

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 16 : వనపర్తి పట్టణంలోని లక్ష్మీ గణపతి ఆలయంలో న్యూ గంజ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన నవరాత్రి ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామివారి అభిషేకంతో ప్రారంభమైన కార్యక్రమంలో అర్చన, స్వామివారి ఊరేగింపు , చక్రస్నానంతో ఈ ఉత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని వల్లభ్‌నగర్ రాంయువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో గణనాథుడిని మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గణనాథులను నిమజ్జనానికి తరలించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు ప్రేమ్‌నాథ్‌రెడ్డి, ఆరం బాలకృష్ణ, రాకాసి శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, బొల్లం నగేశ్, బండారు కృష్ణయ్య, అరవింద్, శ్రీధర్‌రెడ్డి, రఘు, గంధం రాజు, భాస్కర్‌రెడ్డితోపాటు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

గణేశుడికి ప్రత్యేక పూజలు

అయిజ, సెప్టెంబర్ 16 : వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా వీధివీధినా కొలువుదీరిన గణనాథులు భక్తులచే ఘనమైన పూజలందుకుంటున్నారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. మండపాల్లో పూజలందుకుంటున్న వినాయక ప్రతిమలు వివిధ ఆకృతుల్లో భక్తులను ఆకట్టుకుంటున్నాయి. అయిజ పట్టణంతోపాటు మండలంలోని పలుగ్రామాల్లో కొలువుదీరిన పార్వతి పుత్రుడికి భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. సోమవారం ఆయా మండపాల్లో ప్రతిష్ఠించిన గణనాథులకు భక్తులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు పాల్గొన్నారు.

నేడు గంగమ్మ ఒడికి

అయిజ పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో కొలువుదీరిన గౌరీ పుత్రుడు గణపతి మంగళవారం గంగమ్మ ఒడికి చేరనున్నాడు. 11రోజులపాటు పూజలందుకున్న గణనాథుడికి ఊరూరా శోభాయాత్ర నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, భక్త మండలి సభ్యులతో భజనలు, భాజాభజంత్రీలు, మేళ తాళాలు, డప్పు చప్పుళ్లు, తీన్మార్ దరువుల నడుమ గణపయ్యకు ఘనంగా వీడ్కోలు పలుకనున్నారు.

సద్దలోనిపల్లిలో హోమాలు

మల్దకల్, సెప్టెంబర్ 16 : మండలంలోని సద్దలోనిపల్లి వినాయకుడి ఉత్సవాల సందర్భంగా సోమవారం వినాయకుడికి ఎన్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజారి పాండురంగయ్య ఆధ్వర్యంలో హోమాలు జరిపించారు. కార్యక్రమంలో సత్తన్న, పెద్ద బుడ్డన్న, శ్రీకాంత్, రామ్, గోపాల్, అశోక్, లింగమయ్య, రామకృష్ణ ఉన్నారు.

రూ.1,97,000 @ లడ్డూ

ఎర్రవల్లి చౌరస్తా, సెప్టెంబర్ 16 : స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఎర్రవల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద ఆదివారం రాత్రి లడ్డూ వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రవల్లికి చెందిన బీచుపల్లి, బాదం అశోక్(తండ్రికొడుకులు)రూ.1,97,000 కు లడ్డూను దక్కించుకున్నారు. వీరిని స్వామి యూత్ సభ్యులు అభినందించారు.

రూ.46వేలు..

పెద్దమందడి, సెప్టెంబర్ 16 : మండలంలోని దొడగుంటపల్లిలో ఆదివారం రాత్రి వినాయకుని లడ్డూ వేలం నిర్వహించగా రూ.46వేలకు సలుకుటి లోహిత్‌కుమార్ రెడ్డి దక్కించుకున్నారు. అదేవిధంగా ఆపిల్ పండును నర్వ గణేశ్‌ను రూ.15,500కు దక్కించుకున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు జగదీశ్వర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, రాజశేఖర్‌శెట్టి, రమేశ్, భాస్కర్, రాఘవేందర్‌రెడ్డి, శ్రీశైలం, వెంకటేశ్వర్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, బీరయ్య, రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి : నిమజ్జనోత్సవాల్లో చిన్నారులు

వనపర్తి : బాజాభజంత్రీలతో వినాయకుడిని నిమజ్జనానికి తరలిస్తున్న నిర్వాహకులు

వనపర్తి : వినాయకుడి నిమజ్జనోత్సవంలో పాల్గొన్న యువకులు, చిన్నారులు

వనపర్తి : వినాయకుడిని నిమజ్జనోత్సవంలో మహిళల కోలాటం

ఘనంగా మిలాద్-ఉన్-నబీ

- ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు
- శుభాకాంక్షలు తెలిపిన వివిధ పార్టీల నాయకులు
- బందోబస్తు నిర్వహించిన పోలీసులు

మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం మిలాద్-ఉన్-నబీ వేడుకలు జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లో ముస్లింలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరినొకరు ఆలింగం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ముస్లింలకు వివిధ పార్టీల నాయకులు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయా మసీదుల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమాల్లో మత పెద్దలు, మౌజామ్‌లతోపాటు యువకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

– నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

వెల్టూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు



గట్టు జామియా మసీదులో చిన్ని ఖురాన్‌ను ప్రదర్శిస్తున్న ముస్లిం మతపెద్ద

పెబ్బేరులో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ముస్లింలు



ఆత్మకూరు సయ్యదియా మసీదులో అన్నదానం చేస్తున్న యువకులు

కొత్తకోటలో అన్నదాన కార్యక్రమం చేపట్టిన ముస్లిం యువకులు

అమరవీరుల స్ఫూర్తితో ముందుకు సాగాలి

పాన్‌గల్, సెప్టెంబర్16 : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ముందుకు సాగాలని సీపీఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ అన్నారు. సోమవారం మండలంలోని తెల్లరాళ్లపల్లితండాలో వీర తెలంగాణ సాయుధ వారోత్సావాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో 4500మంది కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారని, కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పదిలక్షల ఎకరాల భూములను ప్రజలకు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా వెంగళాయిపల్లిలో సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బాల్యానాయక్, సీపీఐ జిల్లా నాయకుడు శ్రీరాం తదితరులు పాల్గొన్నారు.

తల్పునూర్‌లో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు

ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే..

గోపాల్‌పేట, సెప్టెంబర్ 16 : ఎప్పుడైనా ప్రజల పక్షాన నిలబడి పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఐ జిల్లా కార్యదర్శి కే విజయరాములు అన్నారు. సోమవారం మండలంలోని పోల్కెపహాడ్, రేవల్లి, తల్పునూర్‌లో సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎర్రజెండా ఎగురవేసి పోరాటంలో అశువులు బాసిన అమరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు చంద్రయ్య, శ్రీరాం, రమేశ్, గోపాలకృష్ణ, కుతుబ్, మహేశ్, లక్ష్మీనారాయణ, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే అయ్యప్పకు ఘన నివాళి

కొత్తకోట, సెప్టెంబర్16 : వనపర్తి మాజీ ఎమ్మెల్యే అయ్యప్ప 13వ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. కొత్తకోట చౌరస్తాలో ఆయన విగ్రహానికి మాజీ జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, మాజీ ఎంపీపీ గుంతమౌనిక, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్‌లు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ మాట్లాడుతూ అయ్యప్ప సేవలు వనపర్తి నియోజకవర్గ ప్రజలు మరువలేవని, పట్టణంలో బస్టాండు, జూనియర్ కళాశాల, పోలీస్ స్టేషన్‌తోపాటు బీడీ కార్మికుల దవాఖాన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయన హయాంలోనే ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఇదే కాకుండా పట్టణంలోని నిరుపేద ప్రజలకు ఇండ్ల నిర్మించిన మహానుభావుడని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పీజేబాబు, కౌన్సిలర్లు సంధ్యారవీందర్‌రెడ్డి, పద్మాఅయ్యన్న, ఖాజామైనుద్దీన్, రాములుయాదవ్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే అయ్యప్ప విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అఖిలపక్ష నేతలు

ఘనంగా ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 16 : జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో సోమవారం టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను డిపో అధ్యక్షుడు జేవీ స్వామి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ వీరాంజనేయులు జెండా ఆవిష్కరణ చేసి కార్మికులతో కలిసి సంఘం నేతలు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, డిపో కార్యదర్శి ఏ కృష్ణయ్య, రీజియన్ ప్రచార కార్యదర్శి కాంతికుమార్, కార్యదర్శి ఎండీ ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

కారు బోల్తా ఇద్దరికి గాయాలు

ఉండవెల్లి, సెప్టెంబర్ 16 : కారు బోల్తా పడిన ఇద్దరికి గాయాలైన ఘటన సోమవారం ఉదయం ఉండవెల్లి మండలం ఇటిక్యాలపాడు శివారులో చోటు చేసుకున్నది. ఏఎస్సై సుబ్బారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర రాష్ట్రం నాగపూర్‌కు చెందిన రామాంజన్ బెనర్జీ తన భార్య అంతర, కూతురు అద్విత్య, స్నేహితుడు జినేశ్, అతడి భార్య ధనశ్రీ, కుమారుడు అనుష్‌తో కలిసి విహారయాత్రకు ఈ నెల 10న కారులో పాండిచ్చేరికి వెళ్లారు. ఆదివారం తిరుపతిలోని వేంకటేశ్వరస్వామిని దర్శించుకొని మహారాష్ట్రలోని నాగపూర్‌కు వెళ్తున్నారు. మండలంలోని ఇటిక్యాలపాడు శివారులోని ఘర్‌దాబా సమీపంలో ముందు టైరు పేలి బొల్తా పడింది. ఈ ఘటనలో రామాంజన్ భార్య అంతర్‌కు గాయాలు కాగా కూతురు అద్విత్యకు తలకు తీవ్ర రక్త గాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా ఉండడంతో కర్నూలు దవాఖానలో చికిత్స పొందుతున్నారు. రామాంజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

విద్యార్థులు వెళ్లాలంటే దారేదీ?

పెబ్బేరు, సెప్టెంబర్ 16 : పెబ్బేరు పట్టణానికి సమీపంలో 44వ నెంబరు జాతీయ రహదారి పక్కనే తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల ఉంది. ఇటీవల కురిసిన వర్షాలకు పాఠశాల ఆవరణలో వర్షం నీరు నిలిచింది. ప్రధాన గేటుకు ఆనుకొని ఉన్న మైదానంలో కుంట ను తలపించే విధంగా నీరు చేరింది. విద్యార్థులు పాఠశాలలోకి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీంతో వారు చుట్టూ తిరిగి భవనం వెనుక వైపు నుంచి వెళ్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని వారు ఎన్నో పర్యాయాలు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా ఫలితం లేదు. నీరు నిలిచిన ప్రాంతంలో మట్టిపోసి చదును చేస్తే ఈ పరిస్థితి ఉండదు. ప్రతియేటా వర్షాకాలంలో విద్యార్థులు ఈ అవస్థలు తప్పడం లేదు. ఉన్నతాధికారులైన స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

పెబ్బేరు సమీపంలో ఆదర్శ పాఠశాలలోనికి వెళ్లలేని విధంగా నిలిచిన నీరు

బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

కొత్తకోట, సెప్టెంబర్ 16 : బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం సాయంత్రం ముమ్మళ్లపల్లి వద్ద చోటు చేసుకున్నది. ఎస్సై మంజునాథ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బెంగుళూర్‌కు చెందిన రోహన్ (36)గత రెండు రోజుల కిందట తన స్పోర్ట్స్ బైక్‌పై హైదరాబాద్‌కు వచ్చాడు. తిరిగి సోమవారం బెంగుళూరుకు వెళ్తుండగా కొత్తకోట మండలం ముమ్మళ్లపల్లి 44వ జాతీయ రహదారి బైక్ ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న కల్వర్టును ఢీకొని కింద పడడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులుమృతదేహాన్ని వనపర్తి మార్చురీకి తరలించారు.

ఆ ఠాణాల్లో అన్నీ పంచాయితీలే..! కథనంపై ఆరా..

- ప్రత్యేక పోలీస్ బృందంతో పూర్తి స్థాయిలో విచారణ

గద్వాల, సెప్టెంబర్ 16 : 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో సోమవారం ప్రచురితమైన 'ఆ ఠాణాల్లో అన్ని పంచాయితీలే..' అన్న కథనంపై జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి రహస్యంగా ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఠాణాల్లో ఎవరెవరు ఉన్నారు.. వారు ఏం చేస్తున్నారు.. వారు అవినీతికి పాల్పడ్డారా.. అక్రమ వసూళ్లు చేస్తున్నారా.. ఠాణాకు వచ్చే బాధితులకు సంబంధించి సమస్యను సెటిల్‌మెంట్ చేసి డబ్బులు వసూలు చేస్తున్నారా.. అన్న విషయాలపై పోలీసు ప్రత్యేక బృందాన్ని నియమించి లోతుగా విచారించేందుకు సిద్ధం అయినట్లు సమాచారం. ఠాణాల్లో పనిచేసే సిబ్బందిపై విడిగా విచారణ నిర్వహించి వారి వివరాలను ఓ నివేదిక ద్వారా సమర్పించాలని ప్రత్యేక పోలీస్ బృందం సభ్యులకు జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశించినట్లు తెలిసింది. అయితే సోమవారం పత్రికలో వచ్చిన కథనంపై ఠాణాలో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తం అయ్యారు. అందులో ఉన్నతాధికారులు ఓ ప్రత్యేక బృందం ద్వారా విచారణ నిర్వహించేందుకు సిద్ధం అయినట్లు తెలుసుకున్న సిబ్బందిలో టెన్షన్ నెలకొంది.

నేడు తెలంగాణతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం

- హాజరుకానున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

గోపాల్‌పేట, సెప్టెంబర్ 16 : తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక తెలంగాణ తల్లి, ఆమె విగ్రహాన్ని రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో ప్రతిష్ఠించడానికి కేటాయించారు. ఆ స్థలంలో కాంగ్రెస్ నాయకులు రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియంతృత్వాన్ని నిరసిస్తూ మంగళవారం తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని జమ్మిచెట్టు చౌరస్తా నుంచి పార్టీ శ్రేణులు ర్యాలీగా బయలుదేరి, గోపాల్‌పేట మండలకేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొల్లెద్దుల బాలరాజు సోమవారం ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సీటీపాడులో రక్తదాన శిబిరం



అయిజ రూరల్ : సీటీపాడులో రక్తదానం చేస్తున్న యువకులు

అయిజరూరల్, సెప్టెంబర్ 16 : వినాయక చవితిని పురస్కరించుకొని మండల పరిధిలోని చిన్నతాండ్రపాడులో సోమవారం గణేశ్‌యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు పెద్దసంఖ్యలో తరలివచ్చి రక్తదానం చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు, గణేశ్‌యూత్ సభ్యులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

కొత్తకోట,సెప్టెంబర్ 16 : కొత్తకోట 14వ వార్డులో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రిక్షా కార్మికుడు అశోక్ ఇల్లు కూలి పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నాడు. సోమవారం జేఎస్ఆర్ ఫౌండేషన్ సేవా సభ్యుడు అతనికి 25 కిలోల సన్న బియ్యం, గోదుమ పిండి, కందిపప్పు, మంచినూనె, సబ్బులు ఇతర నిత్యావసర సరుకులు అందజేసి మనోధైర్యాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు సతీశ్‌రాజ్, మహిమరాజ్, కరుణకుమార్, సంతోష్‌రాజ్, సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ప్రతిభకనబర్చిన విద్యార్థులు

ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో సీనియర్ కరాటే మాస్టర్లు

కొత్తకోట, సెప్టెంబర్16 : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఆదివారం నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కొత్తకొటకు చెందిన గాడ్స్ ఆన్ వారియర్స్ షోటోఖాన్ కరాటే డూ ఇండియాకు చెందిన విద్యార్థులు కటాస్, కుమ్మితే, వెపన్స్ వంటి విభాగాల్లో పతకాలు సాధించినట్లు క్లబ్ ఫౌండర్ అబ్దుల్‌నబీ తెలిపారు. పతకాలు, సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులను సోమవారం సీనియర్ కరాటే మాస్టర్లు ఎంఏ ఇప్తార్, రఫీ, ఖాద్రి, వెంకటేశ్, పరమేశ్, అరవింద్‌చారి, శివరాజ్, జాంగిర్, అంజి, మంజునాథ్ తదితరులు అభినందించారు.

రేపు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు

గోపాల్‌పేట, సెప్టెంబర్ 16 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 18న గోపాల్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో మండల స్థాయి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ (అండర్-14, 17) పోటీలు నిర్వహించ నున్నట్లు పీఈటీ సురేందర్‌రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనాలనుకునే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు బాల, బాలికలు తమ స్కూల్ బోనఫైడ్‌తో బుధవారం ఉదయం 9గంటలలోపు వారి జట్ల పేర్లు పాఠశాలలో నమోదు చేయించుకోవాలని కోరారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

కొత్తకోట,సెప్టెంబర్ 16 : మండలంలోని కానాయపల్లి గ్రామంలో సోమవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎమ్మెల్యే జీఎంఆర్ ఆదేశం మేరకు లబ్ధిదారులకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల సురేంద్రనాథ్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో గోకరయ్య, లక్ష్మీనారాయణ, రాములు, బొజ్జన్న, జనుంపల్లి గిరి పాల్గొన్నారు.

'ధర్మం గెలిచిన సభ' కరపత్రం ఆవిష్కరణ

మదనాపురం, సెప్టెంబర్ 16 : రాయికంటి రాందాస్, ఆర్ఆర్ సింగిరెడ్డి పరమేశ్ నాయకత్వంలో నిర్వహించబోతున్న ధర్మం గెలిచిన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కురుమూర్తి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో ధర్మం గెలిచిన సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్‌చైర్మన్ తిరుపతిరెడ్డి, కురుమూర్తి, కృష్ణ, మహదేవన్‌గౌడ్, ఖాజామైనుద్దీన్, సాయిబాబా, మహేశ్, ఖాజారాం, నరేశ్‌నాయక్, మధు, నాగేందర్, రాజు, పరశురాం, వినోద్, వరుణ్, మహేశ్, నాగరాజు, సునీల్, అల్లిబాబు, రాజు, హరి పాల్గొన్నారు.

క్షౌర వృత్తిదారుల దినోత్సవం

వడ్డేపల్లి, సెప్టెంబర్ 16 : శాంతినగర్‌లో సోమవారం క్షౌరవృత్తిదారుల దినోత్సవాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణుల మూల పురుషుడు, వారి కులదైవం వైద్య ధన్వంతరి చిత్రపటానికి పూలమాల వేసి కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి దస్తగిరి పాల్గొన్నారు.